# దెయ్యం కథ

కథ

సి.ఎన్.చంద్రశేఖర్

''నాన్నా మీరో దెయ్యం కథ రాయకూడదూ?'' అని అడిగింది నన్ను స్పందన ఓ రోజు.

''నీకెందుకా కోరిక పుట్టింది?'' అని అడిగాను.


''దెయ్యం కథలు చదవడానికి బాగుంటాయి. థ్రిల్లింగ్ గానూ ఉంటాయి. రియాలిటీ వదిలేస్తే ఫిక్షన్ టైపులో వినోదాన్నిస్తాయి'' అంది.

''అది చెప్పింది నిజమే. ఇంతదాకా అన్ని రకాల కథలూ రాశారు. దెయ్యం కథ ఒకటి కూడా రాయలేదు. ఇప్పుడు రాస్తే మీ సొమ్మేం పోతుంది?'' అంది నా శ్రీమతి రాధిక.

''సొమ్ము పోదు వస్తుంది, పత్రికల నుంచి పారితోషికం రూపంలో'' అన్నాను నవ్వుతూ.

''అయితే రాయండి నాన్నా నా కోసం...ప్లీజ్''

''అలాగే నా అభిమానిగా నీ కోరిక తప్పక తీరుస్తాను'' అంటూ చేయెత్తి అభయమిచ్చాను.



అప్పట్నుంచీ మొదలయ్యాయి నా పాట్లు. ప్లాట్లు తోస్తున్నాయి కాని అన్నీ యిదివరకే చదివినట్లు అనిపించసాగాయి. క్రొత్తగా అనిపించినవాటికి ముగింపు తోచడం లేదు. అప్పుడు గుర్తుకొచ్చారు నా చిన్ననాటి స్నేహితులు చక్రపాణి, సుధీర్‌లు. ఈ సారి చిత్తూరు వెళ్ళినప్పుడు వాళ్ళను కలసి నా కథకు ముడిసరకును అందజేయగలరేమో కనుక్కోవాలి. ఎందుకంటె వాళ్ళ పెద్దలు పల్లెటూరు నుంచి ఉద్యోగరీత్యా పట్టణానికి వచ్చి స్థిరపడినవాళ్ళు. వీళ్ళిద్దరు తరచుగా తమ గ్రామానికి వెళ్ళి వస్తూండేవాళ్లు. కాబట్టి వాళ్ళకు దెయ్యం గురించిన అనుభవాలు ఎదురై ఉండవచ్చు. లేదా తమ పెద్దల ద్వారా అటువంటి అనుభవాల గురించి విని ఉండవచ్చు అనుకున్నాను.

అలా అనుకున్న నెల రోజులకే తిరుపతి వెళ్ళే అవకాశం వచ్చింది నాకు. తన పుస్తకావిష్కరణ సభకు రమ్మని ఓ సాహితీ మిత్రుడు ఉత్తరం రాసి ఆహ్వాన పత్రికను జతచేసి పంపాడు. మరో ఆలోచన లేకుండా వెంకటాద్రికి టికెట్టు రిజర్వ్ చేసుకున్నాను.

ఆదివారం ఉదయం తిరుపతి చేరాను. పది గంటలకు సభ మెదలై ఒంటిగంటకు ముగిసింది. భోజనం ముగించుకుని మూడు గంటలకు చిత్తూరు బస్సెక్కాను. అయిదుగంటలకు బస్సు దిగి నేరుగా చక్రపాణి ఇంటికి వెళ్ళాను. నేను వస్తున్నట్లు తెలియజేసినందువల్ల చక్రపాణి నా కోసమే ఎదురు చూస్తున్నాడు. నన్ను చూసి ఎంతో సంతోషించాడు.

''నువ్వు వస్తున్నట్లు సుధీర్‌కు చెప్పాను. నువ్వు రాగానే మిస్ కాల్ యివ్వమన్నాడు తను బయలుదేరి రావడానికి'' తన సెల్ చేతిలోకి తీసుకుంటూ చెప్పాడు.

మరో పావుగంటకు సుధీర్ వచ్చాడు. కొంతసేపు పిచ్చాపాటి మాట్లాడుకుని, చక్రపాణి శ్రీమతి యిచ్చిన కాఫీ త్రాగి బయటకు నడిచాము.

''టౌన్లోకి వెళ్దామా?'' చక్రపాణి అడిగాడు.

''వద్దు ఆ ట్రాఫిక్ నుంచి, హారన్ల నుంచి తప్పించుకోవడానికే చిత్తూరు వచ్చాను. మెసానిక్ గ్రౌండ్స్ మీదుగా ఫారెస్ట్ చేరుకుని కాసేపు నడుద్దాం. అక్కడే కాసేపు కూర్చుని మాట్లాడుకుందాం. తర్వాత స్మశానం మీదుగా గిరింపేటకు వచ్చేద్దాం'' అన్నాను.

''మధ్యలో ఆ స్మశానం శబ్దం ఎందుకు? డీర్ పార్క్ మీదుగా బ్రాహ్మణవీధికి వద్దాం అనొచ్చుగా?''

''ఆ మాట వాడటంలో ఓ పర్పస్ ఉంది. అదేమిటో తర్వాత చెబుతాను''

''కొంపదీసి అదనపు సంపాదన కోసం 'చేతబడులు, బాణామతి' లాంటి విద్యలు నేర్చుకుంటున్నావా?''

''అది నాకు 'చేత' కాదులే భయపడకు'' అన్నాను.

మా మాటలు వింటున్న సుధీర్ నవ్వాడు.

మెసానిక్ గ్రౌండ్స్ దాటి ఫారెస్టు చేరేసరికి ఏడుగంటలైంది.

''రోజు కంటే ఆదివారాల్లో యిక్కడ జన సంచారం తక్కువగా ఉంటుంది ఎందుకో మరి. సెలవు కాబట్టి యీరోజు ఎక్కువ మంది రావాలి కదా?'' అన్నాడు సుధీర్.

''సెలవు రోజు కాబట్టే సినిమాహాళ్ళకు వెళ్ళేవాళ్ళు, టీవీలో సినిమా చూసేవాళ్లు, బంధుమిత్రుల ఇళ్ళకు వెళ్ళేవాళ్ళు ఎక్కువమంది ఉంటారు. అందువల్ల ఇక్కడకి వచ్చేవాళ్ళు తక్కువగా ఉంటారు. పైగా వీడు వచ్చాడు కాబట్టి మనం ఈ టైంలో ఇక్కడికి వచ్చాం. వాకింగ్‌కు వచ్చేవాళ్ళు ఏ ఐదుగంటలకో మొదలు పెట్టి ఈపాటికి ఇళ్లు చేరుకుని ఉంటారు'' అన్నాడు చక్రపాణి.

''ఈ మధ్య నీకు తెలివితేటలు కొద్దిగా పెరిగినట్లు నా కనిపిస్తూంది'' అన్నాను.

''నువ్వు వెళ్ళిపోయావుగా అజ్ఞానపు పొర తొలగిపోయింది'' అన్నాడు.

''ఒంటరిగా వెళ్ళితే ఏం?
దెయ్యాలేమన్నా తిరుగుతున్నాయా యిక్కడ?''
''అవును మూడు దెయ్యాలు తిరుగుతున్నాయి'' అన్నాడు సుధీర్ నవ్వుతూ.
''నువ్వు వీణ్ణి గుర్తుపట్టలేదా?''
చక్రపాణి నన్ను చూపిస్తూ అడిగాడు.
''అదే అప్పట్నుంచీ చూస్తున్నాను ఎవరా అని శేఖరమా?''

ముగ్గురమూ నవ్వుకున్నాము. 'ఎన్ని రోజులయింది యిలా మనస్ఫూర్తిగా స్నేహితులతో కలసి నవ్వుకుని' అనుకున్నాను.

పారెస్ట్ మొత్తం ఓ రౌండు వేసి ఓ బెంచీపై కూర్చున్నాము ముగ్గురం.

''ఇలా పచ్చటి చెట్ల మధ్య పట్టణ ప్రజలు వాకింగ్ చేసుకోవడానికి, వ్యాయామాలు చేసుకోవడానికి, కూర్చుని మాట్లాడుకోవడానికి ఏర్పాటు చేసిన ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌ను అభినందించాలి'' అన్నాను.

''వాళ్లను అభినందిస్తూ తర్వాత తీరిగ్గా ఉత్తరం రాసి పోస్ట్ చేద్దువుగాని ఆ స్మశానం సంగతేమిటో చెప్పరా సస్పెన్స్ భరించలేకుండా ఉన్నాను'' అన్నాడు చక్రపాణి.

''సస్పెన్స్ ఏం లేదు యిందులో నేను దెయ్యం కథ ఒకటి రాయాలని అనుకుంటున్నాను. అందు కోసం ప్లాటు చెప్పాలి మీరు''

''అంత సీను మాకుంటే నీ కథలు చదివే ఖర్మ మాకెందుకు పట్టేది. మేమే రాసుకుని చదువుకునే వాళ్ళంగా'' అన్నాడు సుధీర్.

''ఇల్లు కట్టడానికి ప్లాటు అడుగు చూపిస్తాం. కథకు ప్లాటు అడిగావో నీ రక్తం కళ్ళజూస్తాం'' అన్నాడు చక్రపాణి.

''చూశారా చూశారా దార్లోకొచ్చేస్తున్నారు. నేను స్మశానం అన్నాను. మీరు రక్తం అంటున్నారు. కమాన్ మీరు ఎప్పుడో ఒకప్పుడు మీ పల్లెలో దెయ్యాలను చూడటం గాని, వాటి గురించి వినడం గాని జరిగి ఉంటుంది. కాస్త గుర్తు తెచ్చుకుని చెప్పండిరా ప్లీజ్''

''దెయ్యం గురించి చెప్పమంటూ నువ్వే దెయ్యంలా మమ్మల్ని పట్టుకుంటావని మేమే నాడూ అనుకోలేదు'' అన్నాడు సుధీర్.

''నో మోర్ జోక్స్, ఓన్లీ స్టోరీస్...చెప్పండి'' అన్నాను.

ఇద్దరూ సీరియస్‌గా ఆలోచించసాగారు. నేను ఆశగా వారివైపే చూస్తూండిపోయాను.

''సారీరా నాకేం గుర్తురావట్లేదు'' సుధీర్ అన్నాడు.

''నాకు కొన్ని ఇన్సిడెంట్లు గుర్తుకొస్తున్నాయి కాని అవి నీకు పనికొస్తాయా లేదో తెలియదు'' అన్నాడు చక్రపాణి.

''ఆ విషయం నాకొదిలెయ్. నీకు ఏవి గుర్తున్నాయో చెప్పు''

చక్రపాణి చెప్పసాగాడు. నేను మధ్యమధ్యలో ప్రశ్నలు వేస్తే ఓపిగ్గా సమాధానాలు చెప్పాడు. అంతా విన్న తర్వాత ''ఇంతేనా? ఇంకా ఏమైనా ఉందా?'' అని అడిగాను.

''ప్రస్తుతానికి యింతే. ఇంటికెళ్ళాక ఏవైనా గుర్తుకొస్తే నిన్ను నిద్రలేపి మరీ చెబుతాను'' అన్నాడు.

ఇంతలో అటుగా వెళ్తున్న శ్రీధర్ కనిపించాడు. శ్రీధర్ డిగ్రీలో మాకు క్లాస్‌మేట్. చక్రపాణి, సుధీర్ అంత ఆత్మీయుడు కాదు కాని నాకు మంచి స్నేహితుడే. మంచి అందగాడు. అయితే ఈ రోజెందుకో అతని ముఖం పాలిపోయి ఉంది. స్నేహితుల్ని చూసిన ఆనందం అతని ముఖంలో కనిపించలేదు.

''ఏయ్ శ్రీధర్. ఎక్కడికి ఈ సమయంలో? చక్రపాణి ప్రశ్నించాడు.

''వాకింగ్‌కి''

''ఇప్పుడా? ఇంత లేటుగానా? అ ఒంటరిగా?''

''ఒంటరిగా వెళ్ళితే ఏం? దెయ్యాలేమన్నా తిరుగుతున్నాయా యిక్కడ?''

''అవును మూడు దెయ్యాలు తిరుగుతున్నాయి'' అన్నాడు సుధీర్ నవ్వుతూ.

''నువ్వు వీణ్ణి గుర్తుపట్టలేదా?'' చక్రపాణి నన్ను చూపిస్తూ అడిగాడు.

''అదే అప్పట్నుంచీ చూస్తున్నాను ఎవరా అని శేఖరమా?''

''అబ్బ ట్యూబులైటు విలిగింది'' సుధీర్ అన్నాడు.

"చీకట్లో ముఖం కనిపించలేదు. పైగా చాలా ఏళ్ళ తరువాత చూస్తున్నాను. ఏరా ఎలా ఉన్నావు? బాగా లావయ్యావు"

"లావుగా ఉన్నాను కాబట్టి బాగున్నాననే అర్థం. నువ్వెలా ఉన్నావు?" అన్నాను.

"టౌన్లో మనవాడిప్పుడు బిగ్‌షాట్ రా. 'కౌన్ బనేగా కరోడ్‌పతి' అని నిన్ను ఎవరైనా అడిగితే 'శ్రీధర్' అని చెప్పు" అన్నాడు సుధీర్.

"వీళ్ళకు యింత వయసొచ్చినా తమాషా మాటలు యింకా పోలేదు" విసుక్కున్నాడు శ్రీధర్.

"నువ్వు ఉద్యోగం చెయ్యడం లేదా యిప్పుడు?" అని అడిగాను.

"చేస్తున్నాను. దాంతో బాటు ఫైనాన్స్ బిజినెస్ చేస్తున్నాను"

"వెరీగుడ్ పదండి యిక వెళదాం" అంటూ లేచాను.

"నువ్వేటు?" చక్రపాణి అడిగాడు శ్రీధర్‌ని.

"ఆ చివరదాకా వెళ్ళొస్తాను"

"ఇంత రాత్రివేళ ఏం పోతావులే. మాతో పాటు వచ్చెయ్. మాట్లాడుకుంటూ వెళదాం" అన్నాను.

"సరే" అన్నాడు శ్రీధర్.

కొంత దూరం నడిచాక చక్రపాణి అన్నాడు "నాకింకో విషయం గుర్తుకొస్తూందిరా. డిగ్రీ చదివే రోజుల్లో ఓ సారి శ్రీనివాసా థియేటర్‌లో 'అడవిరాముడు' సినిమా ఆడుతూంటే ఫస్ట్‌షో కెళ్ళాను. ఇంట్లో వాళ్ళంతా పెళ్ళికి సామిరెడ్డిపల్లెకి వెళ్లారు. నేను సినిమా చూసుకుని, మా అక్కయ్య ఇంట్లో భోజనం చేసి, బస్సులో సామిరెడ్డిపల్లెకు బయలుదేరాను. రోడ్డునుంచి రెండు కిలోమీటర్లు నడవాలి మా పల్లె చేరడానికి. బస్సు దిగి నడక సాగించాను. పదకొండు దాటి ఉంటుంది సమయం. అప్పట్లో నాకు దెయ్యాల గురించిన ఆలోచనలు గాని, భయాలు కాని ఉండేవి కావు. కొంతదూరం నడిచాక ఎవరో పిలిచినట్లనిపిస్తే వెనక్కి తిరిగి చూశాను. చీకట్లో ఒకతను పరుగెత్తుకుంటూ వస్తున్నాడు. అతను నన్ను చేరుకుని "సామిరెడ్డి పల్లెకేనా?" అని అడిగాడు. ఔనన్నాను. "అయితే పదండి. ఒంటరిగా అంతదూరం ఎలా నడవాలబ్బా? అని ఆలోచిస్తున్నాను. నాకు తోడు దొరికారు" అన్నాడు. దారి పొడుగునా దెయ్యం కథలే చెబుతూ వచ్చాడు. మా పల్లె యింకో ఫర్లాంగు దూరం ఉండనగా అతను ఉన్నట్టుండి మాయమయ్యాడు"


"అంటే వాడు దెయ్యమా?" అని అడిగాను.

చక్రపాణి సమాధానం చెప్పేలోపు సుధీర్ "ఒరేయ్ శ్రీధర్ కనిపించడం లేదురా" అన్నాడు. ఇద్దరం గిరుక్కున వెనక్కి తిరిగి చూశాం. శ్రీధర్ మా వెనుక లేదు.

"మన దెయ్యాల కబుర్లు విని బెదిరి పారిపోయాడేమో" అన్నాడు చక్రపాణి నవ్వుతూ.

"అలా భయపడి ఉంటే ఒంటరిగా వెళ్ళేవాడు కాదు. మనతోనే వచ్చేవాడు. దెయ్యం కబుర్లు వద్దని మనల్ని వారించేవాడు. వాడికి వాకింగ్ పూర్తి చేయాలని పట్టుదలగా ఉన్నట్టుంది. ఇక వాడి విషయం వదిలేద్దాం" అన్నాను.

స్మశానం దగ్గరికి రాగానే ముగ్గురం మాటలాపేశాం. అటూ యిటూ చూడకుండా ఎదురుగా కనిపిస్తున్న బాటవైపే చూస్తూ వేగంగా నడవసాగాము. బ్రాహ్మణ వీధిలో ప్రవేశించగానే ఒకరివైపు



మా పల్లె యింకో ఫర్లాంగు దూరం ఉండనగా అతను ఉన్నట్టుండి మాయమయ్యాడు".
"అంటే వాడు దెయ్యమా?" అని అడిగాను.
చక్రపాణి సమాధానం చెప్పేలోపు సుధీర్ "ఒరేయ్ శ్రీధర్ కనిపించడం లేదురా" అన్నాడు. ఇద్దరం గిరుక్కున వెనక్కి తిరిగి చూశాం. శ్రీధర్ మా వెనుక లేదు.

ఒకరు చూసుకుని నవ్వుకున్నాము.

వీధి మొదట్లోనే మా మరో ఫ్రెండ్ ప్రసాద్ కనిపించాడు. అప్పట్లో ప్రభుత్వోద్యోగాలు విరివిగా దొరుకుతూండటంతో మా స్నేహితులందరూ ఏదో ఒక డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం తెచ్చుకుని చిత్తూరులోనే సెటిలయ్యారు. నేనూ ఇరవై ఏళ్ళు చిత్తూరులో పనిచేసి ప్రమోషన్ పై హైదరాబాద్ చేరాను అయిదేళ్ళ క్రితం.

నాతో కుశల ప్రశ్నలయ్యాక "ఏంట్రా రాత్రి పదిగంటలకు ఈ వైపు నుంచి వస్తున్నారు. నాకేదో అనుమానంగా ఉంది. ఓ సారి మీ పాదాలు చూపండి" అన్నాడు నవ్వుతూ.

"ఇక్కడే కూర్చున్నావంటే యింకో గంట తర్వాత శ్రీధర్ వస్తాడు. వాణ్ణి అడుగు ఈ ప్రశ్న" అన్నాడు సుధీర్.

"ఏ శ్రీధర్?"

"కె. శ్రీధర్. మనతో పాటు బి. ఎస్.సి. చదివాడు"

"బాగుంది. నా జోకుకు ధీటుగా నీ జోకు"

"జోకు కాదు నిజంగా వస్తాడు చూడు. ఓ రౌండు వాకింగ్ పూర్తి చేసుకుని వస్తానన్నాడు"

"శ్రీధర్ మీకు కనబడ్డాడా?" ఆశ్చర్యంగా అడిగాడు ప్రసాద్.

"అవును ఏం?" అన్నాను.

"నాలుగు రోజుల క్రితం చనిపోయిన వాడు మీకెలా కనబడ్డాడు?"

"చ...ని...పో...యా...డా?" ఆశ్చర్యంగా నోరు తెరిచాము ముగ్గురం.

"అవును శ్రీధర్ భార్యాపిల్లలు అతనికి శ్రద్ధాంజలి ఘటిస్తూ యిచ్చిన ఫోటో ఓ న్యూస్‌పేపర్ లోకల్ ఎడిషన్‌లో వేశారు ఈ రోజు"

★ ★ ★

"మనం శ్రీధర్‌ని చూశామన్న విషయం మరచిపో. ఇంకెవరితోనూ ఆ విషయం గురించి చర్చించకు. గుర్తు చేసుకునే కొద్దీ మనల్ని భయపెడుతూనే ఉంటుంది ఆ సంఘటన"

నాకు వీడ్కోలు యివ్వడానికి స్టేషన్‌కు వచ్చిన చక్రపాణి నాతో అన్నాడు.

"నిజంగా ఇప్పుడు తలచుకున్నా నాకు ఒళ్ళు గగుర్పొడుస్తుంది. అయితే అతని భార్యాపిల్లల పరిస్థితి చూస్తే ఎంతో జాలేసింది నాకు. వాళ్ళకు బ్యాంకు నుంచి రావాల్సినవి అందేవరకూ ఏదైనా అవసరమయితే మనం సహాయం చేద్దాం" అన్నాను.

"తప్పకుండా చేద్దాం. ఈ లోపల నేను అతని పార్ట్‌నర్స్‌తో కూడా మాట్లాడుతాను"

గార్డు విజిల్ ఊదాడు. నేను ట్రైనెక్కి నా సీట్లో కూర్చున్నాను. చక్రపాణి చెయ్యి ఊపసాగాడు.

"పాణీ ఒక్క విషయం" అన్నాను గట్టిగా.

చక్రపాణి నా దగ్గరికొచ్చాడు.

"నువ్వు సామిరెడ్డిపల్లెలో జరిగిన విషయాలు కొన్ని చెప్పావు. అవన్నీ నిజంగా జరిగాయా?"

"నా విషయంలో జరుగలేదు. ఎవరో చెబితే విన్నాను. నీవు చేసేది రిసెర్చి కాదు కాబట్టి, నీకు కావలసింది కథావస్తువే కాబట్టి నేను చూసినట్లే నీకు చెప్పాను"

"సరే ఉంటాను బై"

"బై హ్యాపీ జర్నీ"

★ ★ ★

హైదరాబాద్ చేరాక శ్రీధర్ సంగతి మరచిపో



## శింబు 'టైం' బాగాలేదు!

'మన్మథ' చిత్రంలో శింబు నటన అందరికీ చిరపరచితమే. తమిళ సినీరంగంలో శింబుకి ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఆమధ్య అందాల తార నయనతారతో చెట్టాపట్టాలేసుకుని తిరిగి వార్తల్లోకి వచ్చాడు శింబు. ఏమైందో ఏమో గానీ ఆమెతో మనస్పర్థలు వచ్చాక శింబు పరిస్థితి ఏం బాగున్నట్టు లేదు. సినిమా షూటింగ్ కోసం దుబాయికి వెళ్లివచ్చాక గానీ  తన పరిస్థితేదో అతనికి తెలీలేదు, ఆమధ్య తానెంతో ముచ్చటపడి ఇక్కడ కొనుక్కున్న లక్షా యాభైవేల విలువైన వాచీ దుబాయిలో పోగొట్టుకుని తెగ ఫీలైపోయాడు. ఆఖరికి తన టైం బాగాలేదని సరిపెట్టుకున్నాడు.

యాను. చక్రపాణి చెప్పినట్లు నా భార్యా పిల్లలకు శ్రీధర్ విషయం చెప్పలేదు. దెయ్యం కథ రాసే ఉద్దేశ్యం కూడా మానుకున్నాను.

వారం రోజుల తర్వాత చక్రపాణి నాకు ఫోన్ చేశాడు.

''ఏమైంది. మళ్ళీ శ్రీధర్ కనబడ్డాడా?'' అపి అడిగా పేజ

''అవును  అంత సరిగ్గా ఎలా ఊహించావు?'' అతని కంఠంలో ఆశ్చర్యం.

''నేను చిత్తూరు వదలి పట్టుమని పదిరోజులైనా కాకముందే ఫోన్ చేశావంటే విషయం అదే అయి ఉంటుందని ఊహించాను. అయినా కొద్దిరోజులు నువ్వు రాత్రుల్లో ఎక్కడా తిరగకుండా ఇంటి పట్టున ఉండటం మంచిది''

''నాకు వాడు కనిపించింది రాత్రిపూట కాదు. పగటి పూట అదీ నేను పనిచేసే కోర్టులో''

''అదెలా సాధ్యం''

''సాధ్యమే. ఎందుకంటే శ్రీధర్ చనిపోలేదు కాబట్టి. బ్రతికే ఉన్నాడు కాబట్టి''

''నిజమా?'' ఆశ్చర్యంగా అడిగాడు.

''నీకు అర్థమయ్యేలా మొదట్నుంచీ చెబుతాను. శ్రీధర్ బ్యాంకులో ఉద్యోగం చేస్తూ భార్యా పిల్లలతో హాయిగా కాలం గుపుతుండేవాడు. ఉన్నట్టుండి వాడికో వెధవాలోచన వచ్చింది. ఎన్నాళ్లయిలా ఒట్టి జీతంతో బ్రతకడం. ఏదైనా వ్యాపారం చేసి బాగా సంపాదించాలని అనుకున్నాడు. సరిగ్గా ఆ సమయంలోనే అతని స్నేహితులిద్దరు ఫైనాన్స్ బిజినెస్ మొదలుపెడుతూంటే తనూ ఓ పార్టనర్‌గా చేరుతానని చెప్పాడు. పెట్టుబడికోసం ఎక్కడెక్కడో ప్రయత్నించి, విఫలమై, చివరకు తన బ్యాంకులోనే ఫ్రాడ్ చేసి డబ్బులు సర్దాడు. ఆ ఫ్రాడ్ బయటపడకుండా తను కవర్ చేయసాగాడు. అతని స్నేహితులు గట్టివాళ్ళు కావడంతో బిజినెస్ రెండేళ్ళలో బాగా పెరిగింది. టర్నోవర్ లక్షల్లోంచి కోట్లల్లోకి మారడానికి మరింత పెట్టుబడి అవసరమైంది. అందుకోసం శ్రీధర్ వివిధ బ్యాంకుల నుంచి వీలైనన్ని క్రెడిట్ కార్డులు పొంది, అలా వచ్చిన మొత్తాన్ని బిజినెస్‌లో పెట్టాడు. బ్యాంకు ఉద్యోగి కాబట్టి అతనికి ఆ కార్డులు పొందడానికి ఎటువంటి యిబ్బందీ కలుగలేదు.

ఇంతలో అతనికి నెల్లూరుకు ట్రాన్స్‌ఫర్ అయింది. అంతవరకూ అతను కవర్ చేసిన ఫ్రాడ్ అతను బ్రాంచి వదలగానే బయటపడింది. బ్యాంకు అధికారులు అతన్ని సస్పెండ్ చేసి డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీతో పాటు పోలీసు కేస్ కూడా ఫైల్ చేశారు. ఇతర బ్యాంకుల్లో కార్డులపై తీసుకున్న అప్పులు తీర్చకపోవడంతో వాళ్ళు పలునోటీసులు యిచ్చి చివరకు లీగల్‌గా ప్రొసీడ్ అయ్యారు. అతను కోర్టుకు హాజరు కాకపోవడంతో అతన్ని అరెస్ట్ చేయమని కోర్టు ఆదేశించింది. ఇవన్నీ చూసి భయపడిన శ్రీధర్ పార్ట్‌నర్స్‌తో తన యిబ్బందులు చెప్పి తన వాటా యిచ్చెయ్యమని అడిగాడు. వాళ్ళు రాత్రికి రాత్రే మొత్తం సొమ్ముతో ఉడాయించారు. అది అతనికి తేరుకోలేని షాకునిచ్చింది. 'తప్పు చేసిన వాడికి వచ్చేవన్నీ తప్పుడు ఆలోచనలే' అన్నట్లు వాడికి యింకో ఆలోచన వచ్చింది. ఎక్కడో బస్సు నదిలో పడి మునిగిపోతే అందులో చనిపోయింది తన భర్తేనని భార్య చేత అందరికీ చెప్పించాడు. శ్రద్ధాంజలి ఘటిస్తూ ఫోటో వేయించాడు. ఏ ఆడదీ బ్రతికుండగా చేయలేని పనిని తన భ్యార్య చేత చేయించాడు దుర్మార్గుడు. అయితే అర్ధరాత్రి తన ఇంటికి వచ్చిన అతన్ని పోలీసులు కాపు కాసి అరెస్ట్ చేశారు. ఈ రోజు కోర్టులో ప్రవేశపెట్టారు''

నేను నమ్మలేకపోతున్నాను. ఎప్పుడూ క్లాసులో ముందు బెంచీలో కూర్చుని లెక్చరర్లు అడిగిన ప్రశ్నలకు వెంటనే జవాబులు చెప్పిన వ్యక్తి, ఆంగ్లభాషలో తన ప్రావీణ్యతను ద్రాక్షపండులాంటి బ్యాంకు ఉద్యోగం సాధించిన వ్యక్తి, కేవలం అతి తక్కువకాలంలో ఎక్కువ డబ్బు సంపాదించాలన్న దురాశతో తన జీవితాన్ని నాశనం చేసుకోడం నా మనసును ఎంతో బాధపెట్టింది. ముఖ్యంగా అతను తన బ్యాంకులో ఫ్రాడ్ చేసి సస్పెండ్ కావడం 'బంగారు బాతుగుడ్డు' కథను గుర్తుకు తెచ్చింది.

''ఏమిట్రా మాట్లాడవు?'' కంగారుగా అడిగాడు చక్రపాణి.

''ఆ రోజు మనం చూసింది దెయ్యాన్ని కాదు. కాని అతని మనసులో దాగిన దురాశ అనే దెయ్యాన్ని మాత్రం యిప్పుడు చూస్తున్నాం''

''ఈ విషయాలన్నీ నాకు మొన్నే తెలిశాయి. నాకు చాలా బాధగా ఉందిరా శేఖరం''

''ఎంతైనా మనతో కలసి చదువుకున్నవాడు కలసి తిరిగినవాడు. అతనలా అయ్యాడంటే బాధ ఉండదా? మనిషి ఎదగాలని  ఆశించడంలో తప్పులేదు కాని ఒక్క రోజులో కోటీశ్వరుడవ్వాలనుకోవడం తప్పు. శ్రీధర్ తన జీతంలో మిగుల్చుకున్నది కొద్ది కొద్దిగా ఇన్వెస్ట్ చేసి శ్రమించి ఉంటే తప్పకుండా మంచి ఫలితం దక్కి ఉండేది. ఒకవేళ అనుభవ రాహిత్యం వల్ల బిజినెస్ ఫెయిలైనా ఉద్యోగం చేతిలో ఉండేది. పాపం అతని భార్యాపిల్లలు కూడా అతని దురాశకు అతనితో పాటు బలి అయ్యారు''

''సరే ఉంటానురా. ఇవన్నీ మనసులో పెట్టుకుని బాధపడకు సమాజంలో జరిగేవన్నీ తెలుసుకోవాలి. మనకు ఉపయోగపడేవే వనసులో ఉంచుకోవాలి''

''కానీ రచయితలు అలా ఉండకూడదు. వాళ్ళు సమాజంలో చూసినవాటిని మర్చిపోకుండా పేపరు మీద పెట్టి కథ రాస్తే మరికొందరికి అది ఓ పాఠంలా ఉపయోగపడుతుంది. ఈ రోజే రాస్తాను దెయ్యం కథ. మనిషి మనసును ఆవహించిన దెయ్యం కథ'' అన్నాను.

★